

manisakshitelugudaliy@gmail.com

మణి సాక్షి MANISAKSHI

నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు

ఎడిటర్ : తాండ్ర శంకర్ గౌడ్

జాతీయ తెలుగు | సంచలన దిన పత్రిక

Published from Hyderabad, Mahaboob Nagar, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Kurnool, Chittoor, Visakhapatam, Prakasham

విలేకరులు కావలెను

మండల రిపోర్టర్లు

నియోజకవర్గం రిపోర్టర్లు

జిల్లా స్టాప్ రిపోర్టర్లు

కావలెను సంప్రదించండి

96184 67971

సంపుటి 03 , సంచిక : 31 శుక్రవారం 16 - 10 - 2026 , పేజీలు : 04, వెల : రూ 2/, సర్క్యూలేషన్ : తెలంగాణ , ఆంధ్రప్రదేశ్



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం: మంత్రి పొంగులేటి

హనుమకొండ జిల్లా మడికొండలో వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు చేశారు..

హనుమకొండ, అక్టోబర్ 15: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా మడికొండలో వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ రాంచంద్రు నాయక్, ఎమ్మెల్యేలు యశస్విని రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, కుడా చైర్‌పర్సన్ సుధారాణి,

భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం..

కీలక ప్రకటన చేసిన పీయూష్ గోయల్



భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంలో తొలి దశ పూర్తి

ప్రస్తుతం ఒప్పందం లీగల్ డ్రాఫ్టింగ్ దశలో ఉందన్న కేంద్ర మంత్రి

చర్చలు కొలిక్కి వస్తున్నాయన్న విదేశాంగ మంత్రి జైశంకర్

పోటీ దేశాలపై పైచేయి సాధించడమే లక్ష్యమంటున్న భారత్

భారత్-అమెరికా మధ్య దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కీలక పురోగతి లభించింది. ఇరు దేశాల మధ్య ప్రతిపాదిత ట్రేడ్ డీల్‌లో మొదటి దశ ఖరారైందని, ప్రస్తుతం ఇది న్యాయపరమైన ముసాయిదా (లీగల్ డ్రాఫ్టింగ్) దశలో ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. గురువారం ఢిల్లీలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన ఈ వివరాలను పంచుకున్నారు."అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందానికి సంబంధించి తొలి విడత చర్చలు ఫలప్రదమయ్యాయి. ప్రస్తుతం దీనికి తుది మెరుగులు దిద్దుతున్నాం. చట్టపరమైన ప్రక్రియ పూర్తయిన తర్వాత, మన పోటీ దేశాలతో పోలిస్తే భారత్‌కు స్పష్టమైన ప్రయోజనాలు చేకూరేలా ఈ ఒప్పందాన్ని అమలు చేస్తాం" అని పీయూష్ గోయల్ వివరించారు.

ఇదే విషయంపై వాణిజ్య శాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ స్పందిస్తూ, చర్చలు సానుకూల దిశలో సాగుతున్నాయని, వీలైనంత త్వరగా ఒప్పందం కొలిక్కి వస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. అమెరికాలో టారిఫ్ విధానంపై మరింత స్పష్టత వచ్చిన తర్వాత ఈ ప్రక్రియ వేగవంతమవుతుందని ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెస్‌ది ప్రజా పాలన కాదు..

పచ్చి దోపిడీ: కల్వకుంట్ల కవిత



కాంగ్రెస్‌ది ప్రజా పాలన కాదు.. పచ్చి దోపిడీ: కల్వకుంట్ల కవిత

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ రక్షణ సేన పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత మరోసారి మండిపడ్డారు. గురువారం బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ది ప్రజాపాలన కాదు.. పచ్చి దోపిడీ, లూటీ పాలన అంటూ అభివర్ణించారు.

కేంద్ర ఖజానాకు భారీ ఆదాయం..

రూ.13.38 లక్షల కోట్ల పన్నుల వసూళ్లు

- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారీగా పెరిగిన పన్నుల వసూళ్లు
- నికర ప్రత్యక్ష పన్నుల ఆదాయం రూ.13.38 లక్షల కోట్లకు చేరిక
- గతేడాదితో పోలిస్తే 13.21 శాతం వృద్ధి నమోదు
- కార్పొరేట్, వ్యక్తిగత, సెక్యూరిటీస్ పన్నుల వసూళ్లలో పెరుగుదల
- రిఫండ్ల జారీలోనూ 24 శాతం వృద్ధి కనిపించినట్లు వెల్లడి



భారత ఆర్థిక వ్యవస్థ పటిష్ఠంగా ఉన్నట్లు సూచిస్తూ ప్రత్యక్ష పన్నుల వసూళ్లలో భారీ వృద్ధి నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026-27)లో అక్టోబర్ 14 నాటికి నికర ప్రత్యక్ష పన్నుల వసూళ్లు రూ.13.38 లక్షల కోట్లకు చేరాయి. గత ఏడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది 13.21 శాతం అధికమని ఆదాయ పన్ను శాఖ నేడు విడుదల చేసిన గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. కార్పొరేట్ పన్ను, నాన్-కార్పొరేట్ పన్ను (వ్యక్తిగత ఆదాయ పన్ను), 'సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్' (ఎస్‌టీటీ) వసూళ్లు పెరగడమే ఈ వృద్ధికి ప్రధాన కారణంగా నిలిచింది.రిఫండ్‌లను సర్దుబాటు చేయకముందు, స్థూల ప్రత్యక్ష పన్నుల వసూళ్లు 14.89 శాతం పెరిగి రూ.16.03 లక్షల కోట్లకు చేరుకున్నాయి. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఈ వసూళ్లు రూ.13.95 లక్షల కోట్లుగా ఉన్నాయి. మరోవైపు ఈ ఏడాది పన్ను చెల్లింపుదారులకు జారీ చేసిన రిఫండ్‌లు కూడా గణనీయంగా పెరిగాయి. గతేడాదితో పోలిస్తే రిఫండ్‌లు 24.22 శాతం పెరిగి రూ.2.65 లక్షల కోట్లకు చేరినట్లు అధికారిక డేటా వెల్లడించింది.విభాగాల వారీగా పరిశీలిస్తే.. నికర కార్పొరేట్ పన్ను వసూళ్లు రూ.4.97 లక్షల కోట్ల నుంచి రూ.5.99 లక్షల కోట్లకు పెరిగాయి. వ్యక్తులు, ఇతర సంస్థలు చెల్లించే నాన్-కార్పొరేట్ పన్నుల నికర వసూళ్లు రూ.6.54 లక్షల కోట్ల నుంచి రూ.6.92 లక్షల కోట్లకు చేరాయి. ముఖ్యంగా స్టాక్ మార్కెట్ లావాదేవీలపై విధించే ఎస్‌టీటీ నికర వసూళ్లు రూ.30,901 కోట్ల నుంచి రూ.46,840 కోట్లకు పెరిగి బలమైన వృద్ధిని నమోదు చేశాయి.స్థూల వసూళ్లలోనూ ఇదే ధోరణి కనిపించింది. గ్రాస్ కార్పొరేట్ ట్యాక్స్ కలెక్షన్లు రూ.6.44 లక్షల కోట్ల నుంచి రూ.7.53 లక్షల కోట్లకు, గ్రాస్ నాన్-కార్పొరేట్ ట్యాక్స్ వసూళ్లు రూ.7.20 లక్షల కోట్ల నుంచి రూ.8.03 లక్షల కోట్లకు పెరిగాయి. కంపెనీలు, వ్యక్తులు, ఇతర సంస్థల నుంచి వసూలు చేసే పన్నులన్నీ ప్రత్యక్ష



సుప్రీంకోర్టు సంచలన తీర్పు.. మత మార్పిడితో రిజర్వేషన్ వర్తించదని స్పష్టం

రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు మరోసారి సంచలన తీర్పు వెలువరించింది. ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా మత మార్పిడి ప్రాతిపదికగా రిజర్వేషన్ ప్రయోజనాలు కల్పించేందుకు కృత్రిమ మార్గాలను సృష్టించడం రాజ్యాంగ విరుద్ధమని ధర్మాసనం అభిప్రాయపడింది.

ఇంటర్నెట్ డెస్క్: రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు మరోసారి సంచలన తీర్పు వెలువరించింది. ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా మత మార్పిడి ప్రాతిపదికగా రిజర్వేషన్ ప్రయోజనాలు కల్పించేందుకు కృత్రిమ మార్గాలను సృష్టించడం రాజ్యాంగ విరుద్ధమని ధర్మాసనం అభిప్రాయపడింది. మతం మారినంత మాత్రాన.. రిజర్వేషన్లు, వెనుకబడిన వర్గాల హోదా వంటి ప్రయోజనాలు ఆటోమేటిగ్గా పొందలేరని పేర్కొంది. ఈ మేరకు మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ.. తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది.

తమిళనాడులో హిందూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల నుంచి ఇస్లాం మతంలోకి మారినవారికి బీసీ ముస్లిం కేటగిరీలో కుల ధ్రువీకరణ పత్రాలు ఇచ్చేందుకు అవకాశం కల్పిస్తూ 2024 మార్చిలో ఉత్తర్వులు జారీచేసింది. మతం మారినంత మాత్రాన గతంలో పొందుతున్న రిజర్వేషన్ ప్రయోజనాలను కోల్పోకూడదని ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే.. ప్రభుత్వ నిర్ణయం రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా ఉందంటూ మద్రాస్ హైకోర్టు స్పష్టం చేసింది.

24 లక్షల ఎకరాల అటవీ భూమి ఏమైంది?

ప్రభుత్వానికి బీజేపీ నేత సూటి ప్రశ్న



తెలంగాణలో 24 లక్షల ఎకరాల అటవీ భూమి మాయమైందని బీజేపీ ఆరోపణ

పెద్ద నాయకులే ప్రభుత్వ, పేదల భూములను కబ్జా చేస్తున్నారని విమర్శ

అసైన్డ్ భూముల అమ్మకానికి ప్రభుత్వం సిద్ధమవుతోందని మహేశ్వర్ రెడ్డి ఆరోపణ

ధరణి, భూ భారతి రెండింటిలోనూ అక్రమాలు కొనసాగుతున్నాయని వ్యాఖ్య

కేంద్ర ఖజానాకు భారీ ఆదాయం.. రూ.13.38 లక్షల కోట్ల పన్నుల వసూళ్లు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారీగా పెరిగిన పన్నుల వసూళ్లు నికర ప్రత్యక్ష పన్నుల ఆదాయం రూ.13.38 లక్షల కోట్లకు చేరిక
గతేడాదితో పోలిస్తే 13.21 శాతం వృద్ధి నమోదుకార్పొరేట్, వ్యక్తిగత, సెక్యూరిటీస్ పన్నుల వసూళ్లలో పెరుగుదల
రిఫండ్ల జారీలోనూ 24 శాతం వృద్ధి కనిపించినట్లు వెల్లడిభారత ఆర్థిక వ్యవస్థ పటిష్ఠంగా ఉన్నట్లు సూచిస్తూ ప్రత్యక్ష పన్నుల వసూళ్లలో భారీ వృద్ధి నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026-27)లో అక్టోబర్ 14 నాటికి నికర ప్రత్యక్ష పన్నుల వసూళ్లు రూ.13.38 లక్షల కోట్లకు చేరాయి. గత ఏడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది 13.21 శాతం అధికమని ఆదాయ పన్ను శాఖ నేడు విడుదల చేసిన గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. కార్పొరేట్ పన్ను, నాన్-కార్పొరేట్ పన్ను (వ్యక్తిగత ఆదాయ పన్ను), 'సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్' (ఎస్‌టీటీ) వసూళ్లు పెరగడమే ఈ వృద్ధికి ప్రధాన కారణంగా నిలిచింది.రిఫండ్‌లను సర్దుబాటు చేయకముందు, స్థూల ప్రత్యక్ష పన్నుల వసూళ్లు 14.89 శాతం పెరిగి రూ.16.03 లక్షల కోట్లకు చేరుకున్నాయి. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఈ వసూళ్లు రూ.13.95 లక్షల కోట్లుగా ఉన్నాయి. మరోవైపు ఈ ఏడాది పన్ను చెల్లింపుదారులకు జారీ చేసిన రిఫండ్‌లు కూడా గణనీయంగా పెరిగాయి. గతేడాదితో పోలిస్తే రిఫండ్‌లు 24.22 శాతం పెరిగి రూ.2.65 లక్షల కోట్లకు చేరినట్లు అధికారిక డేటా వెల్లడించింది.విభాగాల వారీగా పరిశీలిస్తే.. నికర కార్పొరేట్ పన్ను వసూళ్లు రూ.4.97 లక్షల కోట్ల నుంచి రూ.5.99 లక్షల కోట్లకు పెరిగాయి. వ్యక్తులు, ఇతర సంస్థలు చెల్లించే నాన్-కార్పొరేట్ పన్నుల నికర వసూళ్లు రూ.6.54 లక్షల కోట్ల నుంచి రూ.6.92 లక్షల కోట్లకు చేరాయి. ముఖ్యంగా స్టాక్ మార్కెట్ లావాదేవీలపై విధించే ఎస్‌టీటీ నికర వసూళ్లు రూ.30,901 కోట్ల నుంచి రూ.46,840 కోట్లకు పెరిగి బలమైన వృద్ధిని నమోదు చేశాయి.స్థూల వసూళ్లలోనూ ఇదే ధోరణి కనిపించింది. గ్రాస్ కార్పొరేట్ ట్యాక్స్ కలెక్షన్లు రూ.6.44 లక్షల కోట్ల నుంచి రూ.7.53 లక్షల కోట్లకు, గ్రాస్ నాన్-కార్పొరేట్ ట్యాక్స్ వసూళ్లు రూ.7.20 లక్షల కోట్ల నుంచి రూ.8.03 లక్షల కోట్లకు పెరిగాయి. కంపెనీలు, వ్యక్తులు, ఇతర సంస్థల నుంచి వసూలు చేసే పన్నులన్నీ ప్రత్యక్ష పన్నుల పరిధిలోకి వస్తాయని ఆదాయ పన్ను శాఖ తెలిపింది.

సుప్రీంకోర్టు సంచలన తీర్పు.. మత మార్పిడితో రిజర్వేషన్ వర్తించదని స్పష్టం

రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు మరోసారి సంచలన తీర్పు వెలువరించింది. ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా మత మార్పిడి ప్రాతిపదికగా రిజర్వేషన్ ప్రయోజనాలు కల్పించేందుకు కృత్రిమ మార్గాలను సృష్టించడం రాజ్యాంగ విరుద్ధమని ధర్మాసనం అభిప్రాయపడింది.
ఇంటర్నెట్ డెస్క్: రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు మరోసారి సంచలన తీర్పు వెలువరించింది. ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా మత మార్పిడి ప్రాతిపదికగా రిజర్వేషన్ ప్రయోజనాలు కల్పించేందుకు కృత్రిమ మార్గాలను సృష్టించడం రాజ్యాంగ విరుద్ధమని ధర్మాసనం అభిప్రాయపడింది. మతం మారినంత మాత్రాన.. రిజర్వేషన్లు, వెనుకబడిన వర్గాల హోదా వంటి ప్రయోజనాలు ఆటోమేటిగ్గా పొందలేరని పేర్కొంది. ఈ మేరకు మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ.. తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది.
తమిళనాడులో హిందూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల నుంచి ఇస్లాం మతంలోకి మారినవారికి బీసీ ముస్లిం కేటగిరీలో కుల ధ్రువీకరణ పత్రాలు ఇచ్చేందుకు అవకాశం కల్పిస్తూ 2024 మార్చిలో ఉత్తర్వులు జారీచేసింది. మతం మారినంత మాత్రాన గతంలో పొందుతున్న రిజర్వేషన్ ప్రయోజనాలను కోల్పోకూడదని ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే.. ప్రభుత్వ నిర్ణయం రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా ఉందంటూ మద్రాస్ హైకోర్టు స్పష్టం చేసిందిగా.. 2015లో హిందూ మతం నుంచి ఇస్లాంలోకి మారిన సమీర్ అహ్మద్ అనే వ్యక్తి.. తనను ముస్లిం లబ్బాయిస్ వర్గానికి చెందిన వ్యక్తిగా గుర్తిస్తూ కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నారు. స్థానిక తహసీల్దార్ అప్లికేషన్‌ను రిజెక్ట్ చేయడంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు విచారణలో భాగంగా ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల చట్టబద్ధతపై వివాదం రాజుకుంది. ప్రభుత్వం నోటిపై చేసిన 7 బీసీ ముస్లిం సామాజిక వర్గాల్లో.. కేవలం మత మార్పిడితోనే సభ్యత్వం లభించదని హైకోర్టు స్పష్టం చేసింది. ఆయా వర్గాల్లో జన్మతః ఆధారంగా సమాజ గుర్తింపు కీలకమని పేర్కొంటూ.. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను రద్దు చేసింది. దీంతో ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. అక్కడా ఊరట దక్కలేదు.

భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం.. కీలక ప్రకటన చేసిన పీయూష్ గోయల్

భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంలో తొలి దశ పూర్తి ప్రస్తుతం ఒప్పందం లీగల్ డ్రాఫ్టింగ్ దశలో ఉందన్న కేంద్ర మంత్రి
చర్చలు కొలిక్కి వస్తున్నాయన్న విదేశాంగ మంత్రి జైశంకర్ పోటీ దేశాలపై పైచేయి సాధించడమే లక్ష్యమంటున్న భారత్
భారత్-అమెరికా మధ్య దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కీలక పురోగతి లభించింది. ఇరు దేశాల మధ్య ప్రతిపాదిత ట్రేడ్ డీల్‌లో మొదటి దశ ఖరారైందని, ప్రస్తుతం ఇది న్యాయపరమైన ముసాయిదా (లీగల్ డ్రాఫ్టింగ్) దశలో ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. గురువారం ఢిల్లీలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన ఈ వివరాలను పంచుకున్నారు."అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందానికి సంబంధించి తొలి విడత చర్చలు ఫలప్రదమయ్యాయి. ప్రస్తుతం దీనికి తుది మెరుగులు దిద్దుతున్నాం. చట్టపరమైన ప్రక్రియ పూర్తయిన తర్వాత, మన పోటీ దేశాలతో పోలిస్తే భారత్‌కు స్పష్టమైన ప్రయోజనాలు చేకూరేలా ఈ ఒప్పందాన్ని అమలు చేస్తాం" అని పీయూష్ గోయల్ వివరించారు.
ఇదే విషయంపై వాణిజ్య శాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ స్పందిస్తూ, చర్చలు సానుకూల దిశలో సాగుతున్నాయని, వీలైనంత త్వరగా ఒప్పందం కొలిక్కి వస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. అమెరికాలో టారిఫ్ విధానంపై మరింత స్పష్టత వచ్చిన తర్వాత ఈ ప్రక్రియ వేగవంతమవుతుందని ఆయన పేర్కొన్నారు.విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ సైతం ఈ ఒప్పందంపై ఆశాభావం వ్యక్తం చేశారు. చర్చలు తుది దశకు (ల్యాండింగ్ పాయింట్) చేరుకుంటున్నాయని, ఇరు దేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యంలో ఎలాంటి మార్పు లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ ఒప్పందం ద్వారా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌కు దక్కే అదనపు ప్రయోజనాలే కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు.అయితే, అమెరికా ట్రేడ్ రిప్రజెంటేటివ్ (యూఎస్‌టీఆర్) జేమీసన్ గ్రీర్ ఇటీవల మాట్లాడుతూ, ఈ ఒప్పందాన్ని ఖరారు చేసేందుకు ఇరు దేశాలు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నప్పటికీ, ఇది వెంటనే కార్యరూపం దాల్చే అవకాశం లేదని అభిప్రాయపడ్డారు. ఇంకా పరిష్కారం కాని కొన్ని అంశాలపై ఇరు దేశాల మధ్య సంప్రదింపులు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు.టారిఫ్ సమస్యలు, ఇతర అడ్డంకులను తొలగించి, ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే లక్ష్యంతో 2025 ప్రారంభం నుంచి భారత్, అమెరికా మధ్య ఈ చర్చలు సాగుతున్నాయి. గతంలో అమెరికా విధించిన సుంకాలు, హెచ్1బీ వీసా ఫీజుల పెంపు, గ్రీన్ కార్డ్ ప్రాసెసింగ్‌పై ఆంక్షల వంటి పరిణామాలు ఇరు దేశాల సంబంధాలపై ప్రభావం చూపిన నేపథ్యంలో, తాజా పరిణామం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం: మంత్రి పొంగులేటి

హనుమకొండ జిల్లా మడికొండలో వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు చేశారు..హనుమకొండ, అక్టోబర్ 15: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా మడికొండలో వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ రాంచంద్రు నాయక్, ఎమ్మెల్యేలు యశస్విని రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, కుడా చైర్‌పర్సన్ సుధారాణి, కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డితో పాటు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, ఉమ్మడి జిల్లా డీసీసీ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు.
ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. చరిత్రలోనే ఇంత ముందుగా ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రకటించడం ఇదే తొలిసారని పేర్కొంటూ, దీని వెనుక కాంగ్రెస్ పార్టీ వ్యూహాన్ని అర్థం చేసుకోవాలని సూచించారు. పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకునేలా పార్టీ శ్రేణులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. బీఆర్ఎస్ నేత కేటీఆర్ సింగరేణి కార్మికులపై మొసలి కన్నీరు కారుస్తున్నారని పొంగులేటి విమర్శించారు. సింగరేణి సంస్థ నష్టాలకు, 18 గనులు మూతపడటానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక్క గనినైనా కొత్తగా ప్రారంభించారా? అని ప్రశ్నించారు. అప్పట్లో కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తూ సింగరేణిని భ్రష్టు పట్టించారని విమర్శించారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. దేశ రాజకీయాల్లో మార్పు వస్తోందని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్‌ది ప్రజా పాలన కాదు.. పచ్చి దోపిడీ: కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, అక్టోబర్15: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత మరోసారి మండిపడ్డారు. గురువారం బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ది ప్రజాపాలన కాదు.. పచ్చి దోపిడీ, లూటీ పాలన అంటూ అభివర్ణించారు. అనుచరులు, ఆప్తులకు ప్రయోజనం చేకూర్చేందుకు నిబంధనల ఉల్లంఘనలు అని విమర్శించారు. అర్హతలు లేని వారికి కమీషన్ల కోసం పనులు కట్టబెడుతున్నారని ఆరోపించారు. ప్రజలకు, వ్యాపారులకు రక్షణ కల్పించాల్సిన ముఖ్యమంత్రి కార్యాలయంలోనే ఆగడాలు ఏమిటని ప్రభుత్వాన్ని ఆమె సూటిగా ప్రశ్నించారు.కమీషన్ల కోసం బెదిరింపులకు పాల్పడేవారిని వదిలిపెట్టబోమని కవిత హెచ్చరించారు. తెలంగాణలోనూ మహిళా రైతుల సాధికారత చట్టం తీసుకురావాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా రైతులకు, రైతు కూలీలకు చట్టపరమైన గుర్తింపు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మహిళా రైతులకు ప్రభుత్వ పథకాలు, సామాజిక భద్రత తదితర ప్రయోజనాలు అందించాలని రేవంత్ ప్రభుత్వానికి టీఆర్ఎస్ చీఫ్ కవిత స్పష్టం చేశారు.

24 లక్షల ఎకరాల అటవీ భూమి ఏమైంది?: ప్రభుత్వానికి బీజేపీ నేత సూటి ప్రశ్న

తెలంగాణలో దాదాపు 24 లక్షల ఎకరాల అటవీ భూమి లెక్కల్లో వ్యత్యాసం కనిపిస్తోందని, ఆ భూమి ఏమైందో ప్రభుత్వం స్పష్టం చేయాలని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో లక్షలాది ఎకరాల ప్రభుత్వ, అసైన్డ్ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని, ప్రముఖ నాయకులే ఈ భూకబ్జాలకు పాల్పడుతున్నారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. నేడు హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూముల అక్రమాలకు సంబంధించిన గణాంకాలను ఆయన వివరించారు.అధికారిక రికార్డుల ప్రకారం రాష్ట్రంలో 66,33,313 ఎకరాల అటవీ భూమి ఉండాల్సి ఉండగా, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కేవలం 42.53 లక్షల ఎకరాలు మాత్రమే ఉన్నట్లు పేర్కొన్నారని మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ భారీ వ్యత్యాసంపై ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు.

కనకదుర్గ అమ్మవారికి వసంతోత్సవం.. స్కందమాత రూపంలో కనక దుర్గ అమ్మవారు దర్శనం..

జగిత్యాల:(మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 15:



జిల్లా కేంద్రంలోని స్థానికకనక దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో అష్టలక్ష్మి దేవాలయ అవరణలో నిర్వహిస్తున్న దుర్గా శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా కనక దుర్గ అమ్మవారు స్కందమాత రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.
ఉదయం నిత్యకలశ పూజ,లలితపారాయణం నక్షత్ర హారతి, మహిళలు, భవానీ దీక్ష స్వాములతో ,భక్తులతో అమ్మవారు మండపం కిటకిటలాడింది అనంతరం భక్తులకు అల్పాహారం అందించడం జరిగింది. సాయంత్రం అమ్మవారిని అనేక రకాల పండ్లతో అలంకరణతో అమ్మవారికి వసంతోత్సవం ఘనంగా నిర్వహించారు, పండ్ల రసాలచే అభిషేకం సప్త హారతులతో మండపం ప్రాంగణం భక్త కీర్తనలతో మారుమోగిందని కనక దుర్గా సేవా సమితి సభ్యులు తెలిపారు

ఏక్ ధమ్' న్యూస్ రిపోర్టర్లపై ఎస్ఐ థర్డ్ డిగ్రీ ప్రయోగం... ఎస్పీ కార్యాలయానికి అటాచ్..

రాజన్న సిరిసిల్ల జిల్లా: (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 15

.
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో పోలీసుల అధికారదుర్వినియోగం, లంచాల వసూళ్లపై వార్తలు రాసినందుకు 'ఏక్ ధమ్' న్యూస్ రిపోర్టర్లు శేఖర్, సంపత్‌లపై గంభీరావుపేట ఎస్ఐ శ్రీకాంత్ అత్యంత అమానుషంగా 'థర్డ్ డిగ్రీ' ప్రయోగించారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై పోలీసులు ఈ విధమైన దుశ్చర్యకు పాల్పడడం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించింది.
పోలీసుల అవినీతి, అధికార దుర్వినియోగం లంచాల బాగోతంపై 'ఏక్ ధమ్' న్యూస్ రిపోర్టర్లు శేఖర్, సంపత్ ధైర్యంగా సత్యశోధన కథనాలు ప్రచురించారు. దీనిపై కక్షగట్టిన గంభీరావుపేట ఎస్ఐ శ్రీకాంత్ తన అధికార బలంతో వారిని టార్గెట్ చేసి దారుణంగా చితకబాదారు.
జర్నలిస్టులపై జరిగిన ఈ పాశవిక దాడి, పోలీసుల అరాచకంపై ప్రజా సంఘాలు మరియు జర్నలిస్టు వర్గాల నుండి తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. ఈ పరిణామాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే అత్యంత సీరియస్‌గా తీసుకుని వెంటనే స్పందించారు. తక్షణమే చర్యలకు ఉపక్రమిస్తూ, బాధ్యుడైన గంభీరావుపేట ఎస్ఐ శ్రీకాంత్‌ను ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. చట్టాన్ని చేతిలోకి తీసుకుని, పత్రికా స్వేచ్ఛపై దాడి చేసే ఎవరినైనా ఉపేక్షించేది లేదని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి తగు కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు వర్గాలు స్పష్టం చేశాయి



మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తా: డాక్టర్ జి. గంగాసాగర్....

మెట్‌పల్లి:(మణి సాక్షి) అక్టోబర్ 15:

బీజేపీ జగిత్యాల జిల్లా మెడికల్ సెల్ కన్వీనర్‌గా మెట్‌పల్లి పట్టణానికి చెందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జి. గంగాసాగర్ నియమితులయ్యారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు ఆదేశాల మేరకు, రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి ఈ నియామకాన్ని చేపట్టారు.ఈ నేపథ్యంలో జగిత్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ అనూప్ రావు కలిసి డాక్టర్ జి. గంగాసాగర్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు మాట్లాడుతూ.. మెట్‌పల్లి పట్టణానికి చెందిన ప్రముఖ పిల్లలవైద్య నిపుణులు డాక్టర్ జి. గంగాసాగర్‌ను జిల్లా మెడికల్ సెల్ కన్వీనర్‌గా నియమించడం సంతోషకరమని అన్నారు. ఆయన సేవల ద్వారా జిల్లాలోని పేదలకు సకాలంలో వైద్య సహాయం అందించేందుకు మరిన్ని అవకాశాలు ఏర్పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ అనూప్ రావు మాట్లాడుతూ.. ప్రజా సేవలో ముందుండే డాక్టర్ గంగాసాగర్‌కు ఈ నియామకం ద్వారా మరింత మంది పేదలకు సేవ చేసే అవకాశం లభించిందని తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి జరుగుతుందని పేర్కొన్నారు.



జర్నలిస్టుల రక్షణ చట్టం తీసుకురావాలి..

రిపోర్టర్లపై థర్డ్ డిగ్రీని ఖండించిన మొహమ్మద్ ఇమ్రాన్

ఎస్ఐ పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్.....

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 15:

వివిధ వర్గాలకు, సంస్థలను రక్షించడానికి ఉన్నటువంటి రక్షణ చట్టాలను జర్నలిస్టులకు సైతం వర్తింపజేయాలనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జర్నలిస్ట్ నాయకులు కోరుతున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎస్ఐ శ్రీకాంత్ ఇద్దరు రిపోర్టర్లు శేఖర్, సంపత్ లపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిజెజీఖీ) జగిత్యాల జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్, ప్రధాన కార్యదర్శి రవీందర్ రావులు , గురువారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.పోలీసుల అధికార దుర్వినియోగం, లంచాల వసూళ్లపై వార్తలు రాసినందుకే కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం దారుణమని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ, ప్రజాస్వామ్యంలో నాల్గవ స్తంభంగా ఉన్న విలేకరుల పట్ల సదరు ఎస్ఐ వ్యవహరించిన తీరు క్షమించరానిదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేవలం ఎస్ఐని ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేయడం పరిష్కారం కాదని, పోలీసు ఉన్నతాధికారులు ఈ ఘటనపై లోతైన విచారణ జరిపి, బాధ్యుడైన ఎస్ఐ తో పాటు ఇతర అధికారుల పాత్రపై విచారణ జరపి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని కోరారు.

ఎంపీ నిధుల ద్వారా ఐమోస్ట్ లైట్లు మంజూరు.....

జగిత్యాల:(మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 15:

జగిత్యాల రూరల్ మండలంలోని తక్కళ్లపల్లి రాయికల్ టౌన్ లో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ నిధుల ద్వారా ఐమాస్ట్ లైట్లుమంజూరయ్యాయిఈ సందర్భంగా మంజూరుకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని బిజెపి జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ ణతీ. బోగ శ్రావణి అందజేయడం జరిగింది.గామంలో రాత్రివేళల్లో మెరుగైన వెలుతురు కల్పించడంతో పాటు ప్రజలకు భద్రత, సౌకర్యం కల్పించేందుకు ఈ హైమాస్ట్ లైట్లు ఎంతగానో ఉపయోగపడనున్నాయి.గ్రామ అభివృద్ధికి సహకరించిన ఎంపీ ధర్మపురి అర్వింద్ కి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షులు కుర్మా మల్లరెడ్డి, జగిత్యాల పట్టణ అధ్యక్షులు కాశెట్టి తిరుపతి, స్థానిక కౌన్సిలర్ కల్లెడ ధర్మపురి,సురేష్,రాము, ఆముదరాజు, తక్కలపల్లి గ్రామ ఉపసర్పంచ్ కచ్చు మునిరాజు,బన్న సంజీవ్,గుర్రాల తిరుపతి రెడ్డి, పవన్ సింగ్, రవితేజ బోగ నరేష్,శ్రీనివాస్,శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



స్నేహా స్కానింగ్ సెంటర్ ప్రారంభం

రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్...

మెట్ పల్లి:(మణి సాక్షి) అక్టోబర్ 15:



మెట్‌పల్లిలో స్నేహా స్కానింగ్ సెంటర్ ప్రారంభంరిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి

జగిత్యాల జిల్లా, మెట్‌పల్లి: మెట్‌పల్లి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్నేహా స్కానింగ్ సెంటర్‌ను కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి గురువారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ఇతర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ప్రారంభమైన స్నేహా స్కానింగ్ సెంటర్ ప్రజలకు వైద్య పరీక్షల సేవలను అందిస్తూ మంచి ఆదరణ పొందాలని అతిథులు ఆకాంక్షించారు. స్థానిక ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉండటం ఆరోగ్య పరిరక్షణకు దోహదపడుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానిక ప్రముఖులు పాల్గొని స్కానింగ్ సెంటర్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

నిధుల కేటాయింపులో హిందూ పండుగలపై వివక్ష తగదు.

- ఓటు బ్యాంకు రాజకీయాలు మానుకోవాలి.

- బిజెపి నాయకులు నలువాల తిరుపతి,మర్రిపెల్లి సత్యమ్..

జగిత్యాల:(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 15:



తెలంగాణ రాష్ట్రంలోని హిందువులు జరుపుకునే అతిపెద్ద ప్రధానమైన పండుగ సద్దుల బతుకమ్మ,దసరా అని అక్టోబర్ 10 నుండి 20 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హిందువులు వేడుకలు జరుపుకునే ఇంత పెద్ద పండుగకు ప్రభుత్వం కేవలం 10 కోట్ల నిధులు కేటాయించి చేతులు దులుపుకోవడం దుర్మార్గమైన చర్య అని హిందువుల పట్ల హిందువుల పండుగల పట్ల ప్రభుత్వానికి ఇంత వివక్ష తగదని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా రాష్ట్ర జనాభాలో 16 శాతం ఉన్న ముస్లింల పండుగ రంజాన్ కు 33 కోట్ల నిధులు రెండు శాతం ఉన్న క్రైస్తవుల పండుగ క్రిస్మస్ కు 33 కోట్ల నిధులు కేటాయించిందని 82 శాతం ఉన్న హిందువుల పండుగబతుకమ్మ, దసరాకు కేవలం 10 కోట్లు కేటాయించి చేతులు దులుపుకొని ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతుందని అన్నారు. తెలంగాణలో గ్రామస్థాయి నుండి రాష్ట్ర రాజధాని ట్యాంకుబండ్ పై అంగరంగ వైభవంగా జరిగే సద్దుల బతుకమ్మ వేడుకలకు అరకొరగా కేటాయించిన 10 కోట్ల రూపాయలు ఏ మూలకు సరిపోతాయని ప్రశ్నించారు. పక్క రాష్ట్రం కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఏటా జరిగే దసరా మైసూరు ఉత్సవాలకు అక్కడి ప్రభుత్వం 30 కోట్ల నిధులు కేటాయిస్తే తెలంగాణ ప్రభుత్వం నిధుల కేటాయింపు విషయంలో అధ్వానంగా ఉందని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగనణలో తెలంగాణలో క్రైస్తవ కుటుంబాలు ఒక్కటి కూడా లేవని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగనణ లెక్కలు చెబుతున్నాయని అలాంటప్పుడు 33 కోట్ల నిధులు క్రిస్మస్ పండుగకి ఎందుకు కేటాయించినట్లని దీనికి ప్రభుత్వ పెద్దలు సమాధానం చెప్పాలన్నారు. 18% ఉన్న ప్రజలకు 66 కోట్లు కేటాయించినప్పుడు 82 శాతం ఉన్న హిందువులకు కూడా జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించి హిందువుల పండుగలను ఎలాంటి అంక్షలు లేకుండా అంగరంగ వైభవంగా జరుపుకునే అవకాశం కల్పించాలని హిందూ ఆలయాలకు విరాళాల రూపంలో వచ్చే నిధులను దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోకి తీసుకున్నట్లే మసీదులు చర్చిల ద్వారా వచ్చే ఆదాయాన్ని కూడా ప్రభుత్వ ఖజానాలో చేర్చుకోవాలని లేదంటే హిందూ దేవాలయాలపై ప్రభుత్వ యాజమాయిషి లేకుండా హిందూ పీఠాధిపతులకు లేదా మఠాధిపతులకు అప్పగించాలని డిమాండ్ చేశారు.ఈసమావేశంలో మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పిండేరు భానుప్రియ బిజెపి జిల్లా కోశాధికారి సుంకేటి దశరథ రెడ్డి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సింగు అంజలి జగిత్యాల అర్బన్ మండల అధ్యక్షుడురాంరెడ్డి, పిండేరు శ్రవణ్ కుమార్,సింగు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఈటల రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం....

హైదరాబాద్/ షామీర్‌పేట్:(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 15:

అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని షామీర్‌పేట్‌లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం విశ్వబ్రాహ్మణుల సమస్యలు, సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు.

ప్రధానంగా కోరిన విజ్ఞప్తులు:

1.ఉప్పల్ భగాయత్‌లో కేటాయించిన ఐదు ఎకరాల స్థలంలో విశ్వబ్రాహ్మణులందరికీ సభ్యత్వం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి.

2.విశ్వకర్మ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, సమాజ అభివృద్ధికి తగిన ప్రాధాన్యత కల్పించాలి.

3.50 సంపత్సరాలు నిండిన అర్హులైన విశ్వకర్మలకు నెలకు ?5,000 పింఛన్ అందించాలి.

4.తెల్ల రేషన్ కార్డులు కలిగిన అర్హులైన పేద కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేయాలి.

విశ్వకర్మ సమాజ అభ్యున్నతి, హక్కుల సాధన, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని.ఈ సమస్యలపై ఈటల రాజేందర్ సానుకూలంగా స్పందించి, సంబంధిత అంశాలపై తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని తెలియజేశారు.ఈ సమావేశంలో పటాన్‌చెరు విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కృష్ణమూర్తి పాల్గొన్నారు.



ధర్మపురిలో చిల్డ్రన్ పార్క్, బస్తీ దవాఖాన ప్రారంభించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

జగిత్యాల/ధర్మపురి: (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 15:

జగిత్యాల/ధర్మపురి: (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 15: పట్టణంలోని కమలాపూర్ రోడ్డులో ఉన్న ఇందిరమ్మ కాలనీలో నూతనంగా నిర్మించిన చిల్డ్రన్ పార్క్, బస్తీ దవాఖానను తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనభట్ల దినేష్, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి తో కలిసి ఆయన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ...పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. చిన్నారులు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆటపాటలతో గడిపేందుకు చిల్డ్రన్ పార్కులు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అదేవిధంగా, బస్తీ దవాఖాన ద్వారా స్థానిక ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.



ప్రజల అవసరాలను గుర్తించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందని పేర్కొన్నారు. ప్రజలు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు 7వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.



మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

గోదావరి పుష్కరాల పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలి

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

నవంబర్ 1 నుంచి మే 31 వరకు అన్ని పనులు పూర్తి చేసేలా కార్యాచరణ ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలిలి

పెండింగ్ భూసేకరణ నోటిఫికేషన్లను సోమవారం నుంచి జారీ చేయాలిలి

నెలవారీ లక్ష్యాలతో అవసరం అయితే రాత్రింబవళ్లు పనులు చేపట్టాలి... జాప్యం జరిగితే జిల్లాకు చెడ్డపేరు వస్తుందిలి

గోదావరి మహా పుష్కరాలు-2027 ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్.ప్రసునాంబ లతో కలిసి అధికారులతో మంత్రి సమీక్ష.....

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 15:







2027లో నిర్వహించనున్న గోదావరి మహా పుష్కరాలకు సంబంధించి చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు.గురువారం జగిత్యాల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్.ప్రసునాంబలతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో గోదావరి పుష్కరాల ఏర్పాట్లు, అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, పుష్కరాల పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ, పనులను సకాలంలో పూర్తి చేయకపోతే జిల్లాకు చెడ్డపేరు వస్తుందని అన్నారు. ప్రతి పనికి స్పష్టమైన షెడ్యూల్ రూపొందించుకొని, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు చేపట్టే ఏజెన్సీలతో సమన్వయం చేసుకుంటూ, అవసరమైన చోట జనరేటర్లు ఏర్పాటు చేసి రాత్రింబవళ్లు పనులు చేపట్టాలని సూచించారు.నవంబర్ 1వ తేదీ నుంచి వచ్చే ఏడాది మే 30వ తేదీ వరకు అన్ని శాఖలు తమ పరిధిలోని పనులను పూర్తి చేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. నెలవారీ లక్ష్యాలను నిర్దేశించుకొని, వాటి ప్రకారం పనుల పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే చిన్నచిన్న సమస్యలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని, హెడ్ ఆఫీస్ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న అంశాలను ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని చెప్పారు. పెండింగ్ బిల్లుల చెల్లింపులు త్వరగా జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.భూసేకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న నోటిఫికేషన్లను సోమవారం నుంచి జారీ చేయాలని మంత్రి ఆదేశించారు. ఆర్ అండ్ బి రోడ్లకు సంబంధించి 10-ఏ మినహాయింపు ప్రతిపాదనలు పంపించామని, అనుమతులు మూడు రోజుల్లో అందితే వెంటనే భూసేకరణ నోటిఫికేషన్లు జారీ చేయాలని సూచించారు. ముందుగా భూమిని సేకరించి, పరిహారం చెల్లింపులు పూర్తి చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ధర్మపురిలో మహాలక్ష్మి ఘాట్, రోడ్డు విస్తరణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సూచించారు. భూసేకరణకు సంబంధించిన పరిహారం చెల్లింపులను మూడు నెలల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ధర్మపురి ఘాట్‌ను 270 మీటర్ల పొడవుతో అభివృద్ధి చేయాలని స్పష్టం చేశారు. ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణకు సంబంధించిన కూల్చివేత పనులను రెండు రోజుల్లో పూర్తి చేయాలని, కోటిలింగాల ఆలయ కూల్చివేత పూర్తయినందున అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు.గోదావరి పుష్కరాల సందర్భంగా లక్షలాది భక్తులు రానున్న నేపథ్యంలో రోడ్లపై ఎట్టి పరిస్థితులలో ట్రాఫిక్ జామ్ జరగకుండా ముందస్తు పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వాహనాలు సులభతరంగా వెండే విధంగా రూట్ మ్యాప్ లను సిద్ధం చేయాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆధునిక సాంకేతికతను వినియోగించుకుంటూ పుష్కరాలకు సంబంధించిన పనులు వేగవంతంగా పూర్తి అయ్యేవిధంగా చూడాలని అధికారులకు సూచించారు. మే 31,2027 నాటికి ప్రతిపాదించిన పనులు పూర్తి చేసుకోగలిగితేనే పుష్కరాలకు వచ్చే కోట్లాది భక్తులకు అసౌకర్యం కలగకుండా ధార్మికంగా పుణ్యస్నానాలు దైవదర్శనం సజావుగా జరుగుతుందని ఆదేశాగా మనం ముందస్తు ఏర్పాట్లు చేయాలని అన్నారుగత పుష్కర స్నానాల సమయంలో మురికి నీరు, కొంత గోదావరి నదిలో కలవడం వల్ల వివాదం అయిందని ఆ పరిస్థితి రాబోయే పుష్కరాల సమయంలో ఎట్టి పరిస్థితుల్లో ఉండకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సివరేజ్ పనుల కోసం అవసరమైతే అదనపు బడ్జెట్ కేటాయించడానికి కూడా సిద్ధంగా ఉన్నామని దేశంలో ఈ పనులు వేగవంతంగా నాణ్యతతో చేపట్టే వారిని గుర్తించి తీసుకొని రావాలని మంత్రి తెలిపారుజిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ, 2015 గోదావరి పుష్కరాల సమయంలో సుమారు 1.50 కోట్ల మంది భక్తులు వచ్చారని, 2027 పుష్కరాలకు సుమారు 2.40 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఒక్క ధర్మపురి ప్రాంతానికే సుమారు కోటి మంది భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ అంచనాల ఆధారంగా మండలాలు, ఘాట్ల వారీగా భక్తుల రాకపోకలను విశ్లేషించి, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు రూపొందించినట్లు వివరించారు.ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలో కోటి మంది, ధర్మపురి మండలంలో 60 లక్షల మంది, వెల్గటూర్‌లో 40 లక్షల మంది, ఇబ్రహింపట్నంలో 23 లక్షల మంది, మల్లాపూర్‌లో 15 లక్షల మంది, రాయికల్‌లో 5 లక్షల మంది, బీర్పూర్‌లో 2 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేసినట్లు తెలిపారు.ధర్మపురి ప్రాంతంలో హనుమాన్ గడ్డ ఘాట్, పాత వీఐపీ ఘాట్, మంగలి ఘాట్, హరిత ఘాట్, మహాలక్ష్మి ఘాట్ తదితర ఘాట్లతో పాటు వెల్గటూర్, మల్లాపూర్, ఇబ్రహింపట్నం, బీర్పూర్, రాయికల్ మండలాల్లోని వివిధ గ్రామాల వద్ద ఘాట్ల అభివృద్ధి, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు.గోదావరి పుష్కరాల అభివృద్ధి పనులకు సంబంధించి మొత్తం రూ.226.41 కోట్ల బడ్జెట్ మంజూరైందని కలెక్టర్ తెలిపారు. ఇందులో టైర్-1 పనులకు రూ.206.42 కోట్లు, టైర్-2, టైర్-3 పనులకు రూ.19.99 కోట్లు కేటాయించినట్లు వివరించారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, నీటిపారుదల, దేవదాయ, ప్రజారోగ్యం, విద్యుత్, మున్సిపల్, పర్యాటక, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఆధ్వర్యంలో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. వైద్య శాఖకు సంబంధించిన అధికారిక ప్రభుత్వ ఉత్తర్వులు ఇంకా విడుదల కావాల్సి ఉందని పేర్కొన్నారు.ధర్మపురిలో ప్రస్తుతం ఉన్న ఘాట్‌ను 270 మీటర్ల మేర అభివృద్ధి చేసేందుకు రూ.22.16 కోట్లతో పనులు చేపట్టగా, టెండర్లు ఖరారై పనులు ప్రారంభమైనట్లు కలెక్టర్ తెలిపారు. ధర్మపురిలో కొత్తగా 30 మీటర్ల ఘాట్ నిర్మాణానికి రూ.6 కోట్లు, కోటిలింగాలలో 210 మీటర్ల ఘాట్ అభివృద్ధికి రూ.16.13 కోట్లు కేటాయించినట్లు వివరించారు. రాయపట్నం, తిమ్మాపూర్, రాజారం, ఎర్దండి, కొమటి కొండాపూర్, బర్తిపూర్, వేములకూర్తి, రత్నలమడుగు, ఫకీర్ కొండాపూర్, వల్లొండ తదితర ప్రాంతాల్లో కొత్త ఘాట్ల నిర్మాణం, నిర్వహణ పనులకు రూ.11.99 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.ధర్మపురి వీఐపీ ఘాట్ రహదారి నిర్మాణం, రెండు వంతెనలు, హెలిపాడ్ ఏర్పాటుకు సంబంధించిన పనులు, నంది విగ్రహం నుంచి ధర్మపురి ఆలయం వరకు సీసీ రోడ్డు విస్తరణ, కోటిలింగాల ఆలయానికి అప్రోచ్ రోడ్డు నిర్మాణం తదితర పనుల వివరాలను కలెక్టర్ వెల్లడించారు. కమలాపూర్, తిమ్మాపూర్, అక్షయపల్లి రహదారులు, వివిధ బైపాస్ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు కూడా చేపడుతున్నట్లు తెలిపారు.ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలో రూ.15 కోట్లతో 46 అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు మంజూరయ్యాయని, వీటిలో 33 పనులకు ఎల్ఓఏ జారీ చేసినట్లు కలెక్టర్ వివరించారు. మిగిలిన పనులకు టెండర్ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ధర్మపురి, వెల్గటూర్ ప్రాంతాల్లోని ఘాట్లు, పార్కింగ్ స్థలాలు, రహదారుల వద్ద లైటింగ్ ఏర్పాట్లకు రూ.6 కోట్లు కేటాయించగా, రూ.5.46 కోట్లకు పైగా అంచనాలతో పనులు మంజూరయ్యాయని పేర్కొన్నారు.పుష్కరాల సందర్భంగా 12 రోజుల పాటు అవుట్‌డోర్ ఎల్ఈడీ స్క్రీన్ల ఏర్పాటు, ధర్మపురి హరిత హోటల్ మరమ్మతులు, పునరుద్ధరణ పనులను చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఘాట్లు, భక్తుల రాకపోకలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు అవసరమైన పనులు చేపడుతున్నట్లు వివరించారు.రోడ్ల విస్తరణ, ఘాట్ల అభివృద్ధికి అవసరమైన భూసేకరణ వివరాలను కలెక్టర్ సమీక్షించారు. ధర్మపురి మహాలక్ష్మి ఘాట్, రహదారుల విస్తరణకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, పరిహారం చెల్లింపులను మూడు నెలల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భూమి అందుబాటులోకి వచ్చిన వెంటనే పనులు ప్రారంభించేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటున్నట్లు వివరించారు.ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణకు రూ.10 కోట్లు, కోటిలింగాల ఆలయ పునరుద్ధరణకు రూ.10 కోట్లు కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. ధర్మపురి ఆలయ అభివృద్ధికి భూసేకరణ కోసం రూ.20 కోట్లు జమ చేయగా, పరిహారం చెల్లింపుల ప్రక్రియ కొనసాగుతోందని వివరించారు.పుష్కరాల సమయంలో వైద్య శిబిరాలు, అత్యవసర వైద్య సేవల కోసం రూ.2.77 కోట్ల అదనపు నిధులు, శాంతిభద్రతల నిర్వహణ కోసం పోలీసు శాఖకు రూ.5.21 కోట్ల అదనపు నిధుల ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిపారు.పుష్కరాల సమయంలో భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున రహదారులు, ఘాట్లు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, భద్రత, వైద్య సేవలకు సంబంధించిన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.గోదావరి నదిలో మురుగునీరు కల్వకుండ అవసరమైన ఎట్టిపిల నిర్మాణం లేదా మురుగునీటి డైవర్షన్ సంబంధిత పనులు సకాలంలో పూర్తయ్యే విధంగా చూడాలని అన్నారు.ముఖ్యమంత్రి మంత్రులు ఇతర నాయకులు ప్రముఖులు గోదావరి పుష్కర స్నానాలకు ధర్మపురి వచ్చినట్లయితే వారికి ప్రత్యేకంగా వీఐపీ రోడ్డు ఏర్పాటు కోసం హైదరాబాద్ స్థాయిలో ఉన్నతాధికారుల సమావేశం నిర్వహించాల్సి ఉంటుందని కలెక్టర్ మంత్రికి విజ్ఞప్తి చేశారువీఐపీ రోడ్డు, ధర్మపురి ఆలయ మాడవీధుల అభివృద్ధి కోసం అవసరమైన భూసేకరణ చేసేందుకు అట్టనే మినహాయింపు కోసం ప్రతిపాదనలు సమర్పించామని ఇవి తొందరగా వస్తే పనులు వేగవంతంగా ప్రారంభమయ్యే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.మాడ వీధుల అభివృద్ధికి అవసరం భూసేకరణ కోసం 24 కోట్లు, పంచాయతీరాజు రోడ్ల నిర్మాణానికి అవసరమైన భూసేకరణకు 8 కోట్లు, విఐపి రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరాన్ని మిత్తం 8 కోట్లు అవసరం ఉంటాయని ఈ నిధులు వీలైనంత త్వరగా జిల్లాకు చేరేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.గోదావరి పుష్కరాల సమయంలో అవసరమైన మేర పార్కింగ్ స్థలాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, పోలీస్ శాఖ అధికారులతో సమయాన్ని చేసుకుంటూ ఎక్కడ పార్కింగ్ ఏర్పాట్లు ఎంత మేరకు చేయాలో తుది ప్లాన్ ను 10 రోజులలో అందిస్తామని అన్నారు.ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, పుష్కరాల భద్రత కోసం మొత్తం 9,978 మంది పోలీసు సిబ్బందితో పాటు 22 అదనపు బలగాల యూనిట్లను ప్రతిపాదించినట్లు తెలిపారు. ధర్మపురిలో 4,010 మంది సిబ్బంది, 12 యూనిట్లు, బీర్పూర్‌లో 1,990 మంది సిబ్బంది, 10 యూనిట్లు, వెల్గటూర్‌లో 1,861 మంది, మల్లాపూర్‌లో 1,051 మంది, రాయికల్‌లో 626 మంది, ఇబ్రహింపట్నంలో 440 మంది సిబ్బందిని కేటాయించేలా ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు.

భారీ సంఖ్యలో వచ్చే భక్తులను ఉద్దేశించి ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు రాకుండా అవసరమైన మేర రోడ్డు డైవర్షన్స్ చేపడతామని రోడ్లలో ఎక్కడ కూడా ఎటువంటి సమస్య రాకుండా ముందస్తుగానే పరిశీలిస్తామని ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా ఎక్కడికక్కడ సిబ్బందిని ఏర్పాటు చేస్తూ సజావుగా పుష్కరాలను నిర్వహించేందుకు పటిష్ట కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారువివిధ జిల్లాలో మార్గాల నుంచి పుష్కరాలకు వచ్చే భక్తులకు సరైన పార్కింగ్ సౌకర్యం ఉండే విధంగా ప్రణాళికల సిద్ధం చేస్తున్నామని ప్రతి రూటుకు సెపరేట్ పార్కింగ్ ఏరియాలో ఏర్పాటు దిశగా చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎస్. దినేష్, ఆర్.డి.ఓ. లు, పి.ఆర్, ఆర్‌ఎబి, పబ్లిక్ హెల్త్, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ , దేవాదాయ, మున్సిపల్, రెవెన్యూ , పోలీస్ శాఖల అధికారులు , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజల సహకారం, భగవంతుని కృపతో నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం... ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్...

జగిత్యాల:(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 15:





జగిత్యాల పట్టణంలో శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా శ్రీ దుర్గా గాయత్రి సేవా సమితి ఆధ్వర్యం లో గాయత్రి మాత ఆలయం లో,మహా దుర్గా సేవా సమితి ఆధ్వర్యం లో, జయ దుర్గా సేవా సమితి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన. ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలో భగవంతుని కృపతో, ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ సమృద్ధిగా వర్షాలు కురవడంతో ప్రస్తుతం పంటలు చేతికి వచ్చే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. రానున్న రోజుల్లో ఎల్‌నినో తీవ్రత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచించారు.భగవంతుని కృపతో రానున్న రోజుల్లో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా మారి సమృద్ధిగా వర్షాలు కురవాలని, ఎండ తీవ్రత తగ్గి డిసెంబర్ వరకు చల్లటి వాతావరణం కొనసాగాలని ఆకాంక్షించారు.జగిత్యాల నియోజకవర్గంలోని అన్ని ఆలయాలకు నిధులు మంజూరు చేయించి, ఆలయాల అభివృద్ధికి కృషి చేయటం జరిగింది అని తెలిపారు. కులమత బేధాలు లేకుండా అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య,మాజీ మున్సిపల్ ఛైర్మన్ గిరి నాగభూషణం

ఏఎంసి. చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి పాక్స్ చైర్మెన్ కొలుగూరి దామోదర్ రావు కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్ టీ పిసిసి సెక్రటరీ బండ శంకర్ సమిండ్ల శ్రీనివాస్ అదువాల లక్ష్మణ్ కౌన్సిలర్ లు చెట్టె గంగాధర్ దయల చంద్రకళ శంకర్ అరవ లక్ష్మీ రాజు ,చీటి లక్ష్మీనారాయణ,బాల ముకుందం , నక్కల రవీందర్ రెడ్డి,నాయకులు శరత్ రావు గంగాధర్ సుశీల్ జిల్లా యూత్ ఉప అధ్యక్షులు సాయి ఎన్ ఎస్ యు ఐ. భార్గవ్,అక్షయ్ లు తదితరులు పాల్గొన్నారు.

బోనాల పండుగ వేడుకల్లో సందడి చేసిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్.....

జగిత్యాల:(మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 15:

జగిత్యాల పట్టణంలో బోనాల పండుగ, దుర్గా నవరాత్రుల సందర్భంగా వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొన్నారు.

టీఆర్ నగర్‌లో నిర్వహించిన బోనాల పండుగ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగిత్యాల అర్బన్ కాలనీలో దుర్గా నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే టౌన్ హాల్‌లో నిర్వహించిన బోనాల పండుగ కార్యక్రమానికి హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ భక్తిశ్రద్ధలతో పండుగలను జరుపుకోవడం సంతోషకరమని అడువాల జ్యోతి లక్ష్మణ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మొహమ్మద్ చాంద్ పాషా, భగవత్ బాంధవులు, తదితరులు పాల్గొన్నారు.